Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA. MADRAS. SATURDAY. 4-3-1944 No 281

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, - రత్నాబజార్, పి. టి. మద్రాసు.

ఆంజియోలో తీవ్రపోరాటం

జర్మన్ సేనల కొత్తపోటు ప్రారంభం

పంచమసేనకు అనుకూలంగా పరిస్థితిమార్పు

లండను, మార్చి 3:—

ఆంజియోతీర ప్రాంతాన జర్మనుస్థావరాలపైన సన్లయి స్థానాలపైన 800 మిత్రవిమానాలు రోజుతొలిగూడా బాంబులు కురిపిస్తూనే వున్నాయి. అవి లక్ష్యం తప్పకుండా పడవలసినచోటనే పడ్డాయనిగూడా పంచమసేనతో వున్న రాయిటర్సు విలేఖరి వ్రాస్తున్నాడు

జనరల్ క్లార్కు ధైర్యం

పంచమసేన నీనాసైన జనరల్ క్లార్కు యుద్ధరంగానికి పోయిపచ్చి ఆంజియో తీరాన మిత్రసేనలు స్థిరంగా నిలచినవనీ, జర్మనుదాడిని ధైర్యంగా ఎదిర్చి పోరాటం కున్న ప్రాంతాన్ని తిరిగి చేపట్టగలిగారనా చెప్పాడు.

ఇంకా జర్మన్లు బలంగానే వున్నారు

అమెరికా యుద్ధనౌకా కార్యదర్శి స్టిమ్సను పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ మిత్రసేనలు రెండురోజులు బాగా విజృంభించి జర్మనుదాడులను ఆంజియో తీరాన తిరుగగొట్టివనీ, అయినా ఇంకా జర్మనులకు అక్కడ మంచి బలమైన దళాలున్నాయనీ వారి బలాన్నంతా పూర్తిగా వుపయోగించిందీ లేనిదీ చెప్పలేమనీ చెప్పారు.

జర్మనుపోటు వివరాలు

మంగళవారం వుదయం జర్మనుల క్రొత్త పోటు ప్రారంభమైంది. మిత్రఫిరంగులు సుండ్లనూ, మంటలనూ కక్కుతూవున్నా మందుగనులను తీసి రెండు టాంకుదళాలలో జర్మన్లు టాంకులను ముందుకు తీసుకురావటానికి పట్టుదలతో పనిచేసి మిత్రసేనలలోకి చొచ్చుకొని వచ్చారు. సాయంత్రమయ్యేసరికి సైనికులను గుప్పించుతూనే వున్నారు. ఆ విధంగా మూడు డివిజనులు పనిచేస్తూ వచ్చి చీకటి పడేవేళకు జర్మన్లు 1500 గజాలు ముందుకు వచ్చారు. రాత్రి అంతా మిత్రసేనలు వర్షంకురుస్తున్నా గాఢాంధకారంలో జర్మనులపై ఫిరంగివర్షం సాగించినయి. బురవారం వుదయముంతా గూడా అడుగడుగునకూ పోరి కోల్పోయిన వెయ్యి గజాల ప్రాంతాన్ని తిరిగి పట్టుకోగలిగినవి. ఇంకా మిత్రసేనలు ఉత్తరముఖంగా ముందంజ వేస్తున్నాయి.

జర్మన్ల బలం

రాయిటర్సు విలేఖరి ఇట్లా వ్రాస్తున్నాడు: జర్మనులపోటును తట్టుకొన్న మీదట పక్షిగులు పంచమసేనకు అనుకూలంగా మారుతున్నాయి. జర్మన్లు వారుస్వాధీన ప్రాంతాలను పోగొట్టుకొని చాలా నష్టాలపాలై 500 మంది ఖైదీలుగా పట్టుబడ్డారు. ఇంకా తీవ్రంగా పోరు సాగుతూనేవుంది. మొదటి దెబ్బలో పట్టుకున్న ప్రాంతంలో మూడింట రెండువంతులు మిత్రవశమైపోయింది. కాసినో, సిస్టర్నాలపుగ్య కొద్ది సంచులుగూడా జర్మన్లు ఒక్కమైలు లోనుకువచ్చారు. ఆంజియో రోడ్డులో జర్మన్లు ఇంత ప్రతాపము నెప్పుడూ గనుపరచలేదు. 12 రోజుల క్రితం కెసెల్‌రింగ్ సేనాని నాల్గు డివిజన్లు మాత్రమే గలిగియున్నారు. ఇప్పుడు 7 డివిజన్లు పనిచేస్తున్నాయి. మరొకపర్యాయం కెసెల్‌రింగ్ పలుప్రాంతాల విజృంభించవచ్చు. అయితే ఇంతవర కా సూచన లేమీ కనుపించలేదు.

—

అలహాబాదు, మార్చి 2:—

లయోగ మహిళా విద్యాపీఠంలోని కళాశాలలో కస్తూరిబాయి గాంధీపేర ఒకగది కట్టించుటకుగాను రాజాకైలాసనాథకట్టూ గారు 3000/- విరాళ మొసగిరి. అ. ప్రె.

స్పెయిన్ నియంతను కూలదోసే యత్నం

"ఏకజాతీయ మహామండలి" స్థాపన

లండన్, మార్చి 1:—

స్పెయిన్ నియంతయగు జనరల్ ఫ్రాంకోను కూలదోసేటందుకు కంకణబద్ధులైనవారు 'ఏకజాతీయ మహామండలి' అనే సంస్థ పేరట స్పెయినులో వ్యవహరిస్తున్నారని నేడు ఇంగ్లండులోని స్పెయిన్ ప్రవాసుల సంస్థ ప్రకటించింది. ప్రజాతంత్ర పరిపాలనను స్పెయినులో నెలకొల్పవలెనని 'మహామండలి' సంకల్పం.

ఫాసిజమును సర్వనాశనం జేసేటందుకు మిత్రరాజ్యములతోకలిసి 'స్వతంత్ర స్పెయిన్' పనిచేసేటట్లు చూడడం మహామండలి తనకర్తవ్యంగా నిర్ణయించుకున్నదని అంటున్నారు. జనరల్ ఫ్రాంకోను అతడి ఫలాంగిస్టు పక్షమును (స్పెయిన్ ఫాసిస్టుపార్టీ) ఎదుర్కొనబోయే విషమస్థితిలో మహామండలి గట్టి దెబ్బ దీస్తుందనికూడా అంటున్నారు. స్పెయిన్ కన్సర్వేటివ్ రాజకీయవేత్తల ఒక ప్రముఖపక్షం మహామండలితో సహకారం వెలుపుకున్నదని తెలియవచ్చినట్లు పైరం ప్రవాసుల సంస్థ ప్రకటిస్తున్నది.

గాంధిజీపై మాజీగవర్నరు నిందారోపణ

భారత శాసనసభలో ప్రశ్నోత్తరాలు

సైనికుల వేడుకలకు ఏటేటాజరుగు వ్యయం

న్యూఢిల్లీ, మార్చి 2:—

భారత శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వివిధ విషయాలనుగురించి సభ్యులడిగినప్రశ్నలకు ప్రభుత్వంవారీక్రింది విధంగా సమాధాన మిచ్చిరి.

గాంధిజీపై మాజీగవర్నరు నిందారోపణ

పంజాబు మాజీగవర్నరులలో నొకరు ప్రకటించిన (India today and tomorrow) 'భారతదేశం నేడు-రేపు' అనే పుస్తకంలో గాంధిగారినిగురించి "జైలునుంచి బేషరతుగ విడుదల చేయించుకోటానికిగాను గాంధిగారు 21 రోజుల ఉపవాస వ్రతాన్ని కల్పనచేశారు" అని వ్రాయబడిందనీ, లండనులోని రాజకీయ వర్గాలవారందరికన్నీ, ఇండియాలోని దేశభక్తు లెల్లరు పసన్నమై వ్రాతలు మనస్సును కలత పరచినవనిన్నీ హోంమెంబరుగారు తెలుసుకొనినారా, తెలుసుకొనినయెడల అలాంటి అపనిందను అసమ్మతిని ప్రకటించటానికి ఏమిచేయ తలపెట్టినారు? అని శ్రీ కె. ఎస్. గుప్తగారు అడుగగా హోంమెంబరుగారు ప్రశ్నకంతకునూ 'లేదు' అని సమాధాన మిచ్చారు.

సైనికులకు ఆటపాటల ఖర్చు

కాంగ్రెగారడిగిన ప్రశ్నకు యుద్ధకార్యదర్శి సమాధానమిస్తూ సైనికుల వినోదాలకుగాను 1942-43 లో బ్రిటిషు సైనికులకు రు. 60 వేలూ, భారత సైనికులకు రు. 1,14,000 లు వెచ్చించబడిందనీ, 1943-44 లో బ్రిటిషు సైన్యానికి రు. 1,75,000, భారతసైన్యానికి రు. 3,60,000 అంచనా కట్టబడిందనీ, ఇండియాలో వేర్వేరు ప్రాంతాలనుంచి వచ్చిన సైనికులకు వేర్వేరు విధమైన వినోదాలు ఏర్పాటు చేయడం ఆచారమనీ చెప్పారు.

సెక్యూరిటీఖైదీల పునర్విచారణ

సెక్యూరిటీ ఖైదీల పునర్విచారణను గురించి సభ్యుల ప్రశ్నలకు హోంమెంబరుగారు సమాధానమిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి

2 వ పేజీ చూడుడు

బ్రిటను-ఈజిప్టు రాయబారుల సంప్రదింపులు

కెయిరో, మార్చి 2:—

బ్రిటిష్-ఈజిప్టు రాయబారుల సంప్రదింపు లిచ్చట చురుకుగా జరుగుచున్నవి. బ్రిటిషు రాయబారియగు కిల్లెరన్ ప్రభువు ప్రాచ్య కార్యదర్శియగు సర్ వాల్టరు స్మార్టు సమేతంగా ఈజిప్టు ప్రధాని నహాస్ పాషాగారితోను, ఆర్థికశాఖమంత్రి సర్. అమీన్ ఉస్మాన్ పాషాగారితోను రెండు గంటలసేపు మాట్లాడిరి. రూటర్.

జపాన్ శక్తి పూర్తిగా శిథిలమయ్యేవరకూ పోరాటం సాగుతూవుంటుంది

పార్లమెంటులో సర్ జేమ్స్ గ్రిగ్ ప్రకటన

ఆరకాన్‌లో ఆశాభంగంకల్గినా మిత్రరాజ్యాలు మంచిపాఠంనేర్చుకున్నవి

లండను, మార్చి 2:—

జపాన్ బలములను డీకొని పోరాడేటందుకు తగినసన్నాహములను చేసేనని మిత్రబర్మా యుద్ధరంగములను పరిశీలించి ఇండియా సోలమన్స్, న్యూగినీ, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, అమెరికాలలో ఒక ప్రత్యేక కమిటీ పర్యటనం చేసిందని నేడు పార్లమెంటులో బ్రిటిషు యుద్ధమంత్రి సర్ జేమ్స్ గ్రిగ్ వెల్లడిచేసెను.

ఆరకాన్ రంగంలో గత సంవత్సరం ఆశాభంగం కలిగినప్పటికీ, శత్రువును డీకొని పోరాడేటందుకు చక్కని గుణపాఠములను మిత్రరాజ్యబలములు నేర్చుకున్నవనీ, ఇటీవలి ఆరకాన్‌రంగం పోరాటంలో ఆ గుణపాఠముల నేర్పు ఫలించిందనీ పార్లమెంటులో నేడు బ్రిటిషు యుద్ధమంత్రి సర్ జేమ్స్ గ్రిగ్ వెల్లడించెను.

ఇటలీలో ఆంజియోరంగంలో జరిగిన మిత్రబల చర్యలు సహజంగా ఆశాభంగకరంగా అనుపించినప్పటికీ, సత్వరంగా చర్యలు ఫలప్రదం కాలేదని నిష్పృహజెందడం సమర్థనీయంకాదని ఆయన తెలియజేసెను.

పశ్చిమాన, జర్మనీ ఆఖరుకు ఓడిపోయేమాట నిజం. కాని ప్రస్తుతం మాత్రం అమితమనోనిశ్చయంతో జర్మనులు పోరాడుతున్నారు. హిట్లర్ అంతర్యుద్ధకార్యం చెరిస్తే తప్ప, ఇతరత్రా గొప్ప నేర్పు గలిగి జర్మనులు రణరంగంలో పోట్లాడ్డారని సర్ జేమ్స్ గ్రిగ్ ప్రకటించెను.

జర్మనీపని పట్టించినతర్వాత చేతులు ముడుచుకుని ప్రభుత్వం కూర్చుంటుందని మిత్రులుగాని శత్రువులుగాని తలంపనక్కరలేదనీ, జపానుశక్తికూడా పూర్తిగా శిథిలమైనదాకా పోరు సాగుతుందనీ ఆయన తెలియజేసెను.

యుద్ధగతి విమర్శ

గతించిన యుద్ధగతి మానసంతో, ఇప్పటి యుద్ధాన్ని ప్రభుత్వం నడిపిస్తున్నదని అనుమానంగా వున్నదని హౌరబిక్ (లిబరల్) సభలో ప్రసంగించెను. ఇటలీ రంగంలో బ్రిటిషుబలములను సరిగా బందోబస్తుచేయలేదనీ, అవి చేయవలసిన పోరుకు తగినంతగ వాటిని చక్కగా సన్నాహపరుప లేదనీ ఆయన ప్రభుత్వాన్ని నిందించెను. 1942లో సింగపూర్ విషయమై ఏమాటలు తన సభలో చెప్పెనో, ఆ మాటలనే తిరిగి తన ప్రస్తుతంకూడా చెప్పవలసి వున్నదని ఆయన ప్రకటించెను. యుద్ధవ్యయము పరిశీలన కమిటీ వలెనే యుద్ధగతి పరిశీలనసంఘం ఒకటి ఏర్పడవలెనని ఆయన సూచించెను.

కన్సర్వేటివ్ సభ్యుడు టురోన్ తర్వాత ప్రసంగిస్తూ హూరబిక్ ఉపన్యాసం అప్రస్తుత మని నుడివెను.

పార్లమెంటులో సైతం 'ఇన్‌స్పెక్షన్'

తర్వాత సైనికుల జీతాలు ఎక్కువ చేయవలెనని అన్ని పక్షముల తరఫున సభ్యులు కోరిరి. ఇప్పుడు జీతాలు పెంచితే 40 కోట్ల పౌండులు అదనంగా కావలెననీ, అదిగాక ఇన్‌స్పెక్షన్ (అధికసలామణి) కి దారి తీస్తుందనీ యుద్ధమంత్రి సమాధాన మిచ్చెను.

సిగరెట్లకోసం పెనగులాట

5 గురి దుర్మరణం

కొలంబో, ఫిబ్రవరి 25:—

కొలంబోనుంచి జాఫ్నాకుపోయేరాత్రి మెయిలు బాటువాటా స్టేషనును దాటిపోవుచుండగా, ప్రయాణికులు కొందరు రైలు లైనుమీద నిలబడియున్న సుంపుకు సిగరెట్లు పడవేశారు. తాము నుంచున్న లైనుమీద మరొక రైలుబండి వస్తున్నదన్న దృష్టిలేకుండా ఈ సిగరెట్లకోసం పెనగులాట ప్రారంభించారు- ఇంతలో రైలువచ్చింది. ముగ్గురు అంటనే చనిపోయారు, ఇద్దరు ఆసుపత్రిలో చనిపోయారు. వారిలో ఒకడు పిల్లవాడు. అ. ప్రె.

సోవియట్ షరతులకు ఫిన్లండు ఆక్షేపణలు

ఫిన్నిష్ రాయబారి మాస్కో పోవుటలేదు

స్టాకుహోం, మార్చి 2:

ఫిన్లండుకు ముఖ్యపట్టణమైన హెల్సింకీ నగరంలో మామూలుగా నమ్మకమైన వ్యవహారవార్తలను తెలియజేస్తూ ఉండేవారి ద్వారా యీక్రిందివిషయం తెలిసింది.

ఫిన్లండుకు రష్యాప్రభుత్వం సూచించిన సంధిషరతులు ఇష్టమున్న విధంగా అంగీకారయోగ్యంగా లేవని ఫిన్లండుప్రభుత్వం నిర్ణయించింది.

కాని, రష్యా ప్రభుత్వంతో ఫిన్లండు మంత్రివర్గం ఇంకా ప్రాతిపదిక రాయబారములను నాందీప్రస్తావనగా జరుపుటకున్నూ తద్వారా, కొన్ని విషయములలో ధర్మసంధేహములను పరిష్కరించుకొని రష్యా యొక్క నిశ్చితాభిప్రాయమేమిటో తెలిసికొనదలంచియున్నారు. సంధి చేసుకుంటే, ఫిన్లండుయొక్క సైన్యమును పూర్తిగా బర్తరఫ్ చేయవలెనా, లేక కొంత భాగం మాత్రమే బర్తరఫ్ చేయవలెనా అనే విషయమై ముఖ్యంగా ఫిన్లండు ప్రభుత్వానికి సందేహనివృత్తి కావలసియున్నది.

ఫిన్లండు ప్రభుత్వం తరఫున సంధి వ్యవహారాలు మాట్లాడే నిమిత్తం మాస్కో నగరాని కొక రాయబారి బయలుదేరి పోవుచున్నాడనే వార్త అస్వయమని హెల్సింకీ నుండి అమెరికాకు తెలిసింది. కాని, రష్యాతో సంధి చేసికొనే విషయమునే, చాలా ముఖ్యమైన అంశముగా ఫిన్లండు ప్రభుత్వం ఆలోచించుచున్న దనిమాత్రం వార్త వచ్చింది.

ఆంగ్లో-టర్కిష్ సంబంధాలు

టర్కీపత్రికలలో ఉద్రేకపూరితమగు చర్చ

మిత్రమండలి సన్లయిల నిలుపుదల చేసింది

అంకారా, మార్చి 2:—

ఒకపక్షం రోజులు మౌనం వహించిన మీదట టర్కీ పత్రికలు టర్కీ, - ఆంగ్ల దేశసంబంధములలో నేర్పడిన ప్రతిష్టంభన విషయమై మరల ఉద్రేకపూరితమగు చర్చ ప్రారంభించినవి. టర్కీ ఆంగ్ల దేశముల మైత్రిని పత్రికలలో నధికభాగము పునరుద్ఘాటించుచున్నవి. ప్రస్తుత మేర్పడిన అపోహలను తొలగించుటకు మిత్రత్వము సమర్థమైయున్నదని చెప్పుచున్నవి, కాని బ్రిటిషు పత్రికలలో ప్రచురింపబడిన వ్యాసములు టర్కీ దృక్పథమును విక్రతము గానించెనని యు, టర్కీ క్షేమమును పరిగణింపకపోయెననియు చెప్పుచున్నవి. ఈ వారంలో నేషనల్ ఎసెంబ్లీ సమావేశమగునప్పుడు ప్రధానిగాని, విదేశాంగమంత్రిగాని ప్రకటన చేయవచ్చునని విషయాభిజ్ఞులు తలచుచున్నారు.

అంకారాయందలి రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఇరవల మధ్యప్రాచ్యమునుండి టర్కీకి బ్రిటిషు, అమెరికను యుద్ధసన్లయిలు వచ్చుట ఆగిపోయెనని టర్కీయందలి రాజకీయ, సైనికవర్గములవారు తెలిపిరి. బ్రిటిషుసైనికరాయబారవర్గమువారు 4, 5 వారములు టర్కీ సేనానాయకులతో సంభాషణలు జరిపి, ఒడంబడికకు రాజాలక ఫిబ్రవరి 4 వ తేదీన అంకారానుండి కైయోకు వెళ్లిపోయిన సమయమునాడే మధ్యప్రాచ్యమునుండి సన్లయిలు రావడం ఆగిపోయినట్లు గనబడుచున్నది. ఈ రెండు సంఘటనలకును సన్నిహితసంబంధము కలదని వ్యాఖ్యాతలు నమ్ముచున్నారు. కాని బ్రిటిషువర్గములు మాత్రము వ్యాఖ్యానము గానింప నిరాకరించుచున్నారు. ఇందు విషయమై టర్కీవిదేశాంగ కార్యాలయమునకు యేమియు తెలుపబడలేదని టర్కీవర్గములవా రనుచున్నారు.

రెండవ రంగమునకుగాను మిత్రమండలివారికి విశేషముగా యుద్ధసామగ్రి అవసరమై యుండుటచేత అరువు కవులు యేర్పాట్లక్రింద టర్కీకి యింకను యుద్ధసామగ్రి పంపవందుటకు మిత్రదేశములవారు నిశ్చయించిరను విషయమును అధికారరీత్యా ధృవపరిచినను యెట్టి ఆశ్చర్యము కలుగదు.

టర్కీయెడల బ్రిటిషువాణిజ్యవిధానము మారినట్లు సూచనలేమియు లేవు.

టర్కీయుద్ధసన్లయిలు ఆపవచ్చును

లండను, మార్చి 2:—

రాయిటరు డిప్లొమాటిక్ విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

మిత్రమండలివారు టర్కీకి యుద్ధసన్లయిలు ఆపినట్లు అంకారానుండివచ్చిన వార్తలపై నేటి యుదయము బ్రిటిషు అధికారవర్గములవారు యెట్టివాఖ్యానము గానింపలేదు. ఇట్టి చర్య ఆశ్చర్యమేమియు కలిగింపదు. శత్రువుపై ఉపయోగించుటకు మాత్రమే మిత్రమండలివారు యుద్ధసామగ్రి పంపగలరు. తమపంపు యుద్ధసామగ్రిని శత్రువులపై ఉపయోగించు ఉద్దేశ్యము టర్కీకి లేనియెడల తమ ఆయుధములను మందుగుండుసామగ్రిని మిత్రమండలివారు యితరత్ర యెక్కువ ప్రయోజనకరముగ ఉపయోగించుకొనగలుగుదురు. (రూటరు)

ఆరఖానులో మిత్రవిజయం

బ్రిటిషు ప్రధాని అభినందన సందేశం

లండను, మార్చి 2:—

బర్మాలో ఆరఖాన్ రంగమున జపాన సైన్యమును జయప్రదముగా ప్రతిఘటించి విజయం సాధించినందుకు 14వ బ్రిటిషు సైన్యమును అభినందిస్తూ బ్రిటిషు ప్రధానిచర్చిలు గారు అగ్నేయ ఆసియా సర్వసేనానిమౌంటు బాటెన్ ప్రభువుకు సందేశం పంపిరి.

హిట్లరు ఏజెంటు మరణం

లండను, మార్చి 3:—

ఆస్ట్రియను నాజీ పార్టీకి ఇదివరలో నాయకుడూ, ఆస్ట్రియాలో హిట్లరు ఏజంటూ అగు హెర్ తియోడోబిట్ తూర్పు రంగంలో మడసినాడని విషీ రేడియో ప్రకటించింది.

నార్వానగరమును ఎస్టోనియా సరిహద్దుల్లో రష్యన్ విజృంభణ

నాజీసేనల తిరుగుదాడులన్నీ విఫలమైనవి

మాస్కో, మార్చి 3:—

ఉత్తర రష్యారంగంలో 300 మైళ్లు పొడుగున విస్తరించిన యుద్ధరంగంలో రష్యనుసేనలు తీవ్రంగా విజృంభించి మూడు ముఖ్యమైన స్థానములపై పురోగమించి దండయాత్ర సాగించుచున్నవి. ఎస్టోనియా సరిహద్దులపట్టనున్న నార్వానగరము చాలా ముఖ్యమైనది. ఈనగర మును రష్యనులు ఆక్రమిస్తే ఎస్టోనియా రాజ్యంలోనికి సులభంగా ప్రవేశించవచ్చును. నార్వానగరం నార్వా అనే నదిమీద ఉన్నది. నార్వానగరమును రష్యనుసేనలు నలువైపుల ముట్టడించినవి. జర్మనులు నిన్నటి దినం చాలా పర్యాయములు తిరుగుదాడులు చేశారుగాని వెనుకకు తరిమివేయబడిరి.

ఆస్ట్రోవు ప్రాంతంలోని శశిభినో అను పట్టణము రష్యనుల వశమైనది.

నార్వాకు నైరృతిగా రష్యనుసేనలు తమ స్థావరములను కట్టుదిట్టం చేసికొన్నవి. నార్వానగరంనుంచి పారిపోవుటకు జర్మనులకు ఒక్కటేమార్గం మిగిలియున్నది. అది నార్వానుంచి పశ్చిమంగాపోయే రైలుమార్గం. అది ఫిన్లండు సింగశాఖనుంచి 8 మైళ్ళదూరంలో ఉన్నది. ఈ రైలుమార్గమును నిన్న రష్యనుసేనలు ఛేదించి ఆక్రమించినవి. ఫిన్లండు సముద్రతీరం వరకుకూడా రష్యనుసేనలు నిన్న చేరినవి. కనుక నార్వానగరంలోని జర్మనులు పారిపోవుట కిక గత్యంతరంలేదు.

మరొక రష్యనుసేన స్కోపునగరం సరిహద్దులవద్దకు చేరి స్కోపునగరంలోనికి చొచ్చుకొని పోవుచున్నది.

భారతీయ సైనికులు చాలా సమర్థులు

"ఆరకానురంగ అపజయంలోపం వారిది కాదు"

—లార్డ్ వేవెల్



న్యూయార్కు, మార్చి, 1:—

వావెలుప్రభువు సైప్రాయిపదవి స్వీకరింపకపూర్వం వ్రాసిన ఒకవ్యాసము అమెరికాలోని "అట్లాంటిక్" అనే పత్రికలో ప్రకటింపబడినది. ఆ వ్యాసంలో ఫీల్డుమార్షలు వావెలు ఇట్లు వ్రాసెను:—

భారతీయ సైనిక సేవకులకు నేను కృతజ్ఞతాఋణబద్ధుడ నైయున్నాను. భారతీయసైన్యంలో సిక్కులసంఖ్య అత్యధికమైయున్నది. భారతదేశంలోని ఏ యితరసంఘములో నుండియు అంతమంది సైన్యంలో చేరియుండలేదు. ఈ సిక్కులు అన్నివిధముల అత్యుత్తమసైనికులుగా నున్నారు.

మొట్టమొదటివారిగా ఆరకాను యుద్ధరంగంలో నేను దండయాత్రను సాగించి యుండివప్పుడు ఇనుపి అరణ్యప్రాంతములలో యుద్ధం చేయుటకు కావలసిన తర్ఫీదు లేనట్టి భారతీయపటాలములతో నే ఆరకాను దండయాత్రను నే నప్పుడు సాగించవలసి వచ్చెను. అచట రహదారీ సౌకర్యాలు సరిగ్గా లేవు. అది అంతా దుర్గమారణ్యభూమి. అటువంటి ప్రాంతంలో ఒక మంచి ఆయుధపుపట్టువంటి ప్రదేశంలోనున్న జపానుసైన్యాన్ని ఆకస్మికంగా ముట్టడించి పట్టుకోవలెనని నేను భారతీయపటాలములను పంపించాను. నావలమీద మనసీనకు పన్లయిన వచ్చియున్నట్లయితే, ఒక సందర్భంలో మనకే విజయం కలిగేటట్లుగా కన్పించింది. కాని, శత్రువు తక్కువగా నున్న యీ భారతీయ సైనికదళమును బాగా ఆదరించిన జపానుసేన తన అధికతంత్రోపాయములచేత ఆరకాను వశపరచుకొన్నది. అందువల్ల భారతీయ సైనికులు కొంత నిరుత్సాహపడ్డారు. కాని, అది వారి ప్రతిష్ఠలో పడదగిన విషయం కాదు. వారి శిక్షణను, వారి శక్తికి మించినపనిని నేను వారికి ఒప్పగించాను. కాబట్టి ఆ దండయాత్ర విఫలమై అపజయం కలిగినందుకు ప్రధానబాధ్యత నాదే. కాని ఎదిరిపక్షంలో యీ దండయాత్ర విఫలము చేయడం సాధ్యమవదని నెప్పనీలులేదు.

జపానుమీద మనము సత్రమమైన కట్టుదిట్టమైన ఎదుట దండయాత్ర సాగించెడి సమయం వచ్చినప్పుడు, భారతీయ సైనికులు కాల ప్రశస్తంగా అక్కడకు వస్తారు.

(రాయిటర్)

కస్తూరిబాయి మరణమునకు బ్రిటిష్ ప్రభుత్వ సంతాపం

గాంధిజీసతి విడుదలను ఎవరూ కోరలేదు

కామన్సుసభలో ఇండియా కార్యదర్శి తరఫున బట్లర్ ప్రకటన

లండన్, మార్చి 2:—

గాంధీజీ సతి మరణమునకై బ్రిటిషు ప్రభుత్వం సంతాపాన్ని నేను, పార్లమెంటులో బట్లర్ వెల్లడించెను.

ఆమె నిర్బంధంలో వుండగా, విడుదలను కోరుతూ ప్రభుత్వానికి ఎట్టి విన్నపమూ రాలేదనీ అందుచేత ఆగాఖాను భవనంలో నుంచి ఆమెను పంపించివేయడం ఆమెయందుగాని లేక ఆమె కుటుంబీయులందుగాని దయతో ప్రవర్తించినట్లుగానని ప్రభుత్వం ఎంచుకున్నదనీ ఆయన తెలియజేసెను.

బట్లర్ ఆవిషయమై ఇంకా ఈవిధంగా ప్రసంగించెను: "మరణసమయంలో గాంధీజీతోబాటు ఆమెకూడా నిర్బంధంలోనే వుండినది. పిల్లవాన్ని వైద్యవసతులు ఏర్పాటైనవి. ఆమె పరిచారకులే గాక ఆమె కుటుంబ కోరికట్లుగానే ఇతరులు సపర్యలు చేసినారు. దగ్గరబంధువులను చూడడానికి ఆమెకు వీలుకలుగజేయబడినది.

"అంత్యక్రియల సమయంలో దగ్గర వుండడానికి గాంధీజీకి అధికారులు అనుమతి నిచ్చినారు. గాంధీజీ కోర్కెపై ఆగాఖాన్ భవనంలోనే, బంధుమిత్రులు సమక్షంలో అంత్యక్రియలు జరిగినవి."

బెంగాలులో మరణములెక్క

బెంగాలు ప్రభుత్వం ఇంతవరకు తనవారు చేయించిన 6.5 మరణముల లెక్క సరియైనది కాదని వారికి తెలియజేయటానికి ప్రభుత్వం ప్రయత్న పడినదా? అని సభలో సోరన్సన్ అడిగిన ప్రశ్నకు "తప్పకుండా ఈ విషయమై శ్రద్ధ వహించవలెనని ఎమెరితో చెబుతాను" అని బట్లర్ సమాధానమిచ్చెను.

భాగస్తుడు కావలెను

ఇప్పుడు జరుగుచున్న ఒక వ్యాపారానికి రు 20,000 పెట్టుబడి పెట్టగల భాగస్తుడు కావలెను. వివరములకు: జేనియల్ అండ్ కో, యిన్‌వెస్ట్‌మెంటు రేజంట్లు, 16, రత్తెల్ బజారు, పి. టి. మద్రాసు.

అమ్మకం

నాలుగు సంవత్సరములు మాత్రమే పనిచేసిన ఒక ఆయిల్ యెక్సు పెల్లరు-క్రూప్-గ్రూపక్‌వర్కు-పూర్తి పరికరాలతో అమ్మబడును. రోజుకు 30 బస్తాలు పని చేయును. మిగతా వివరములకు దిగువ అడ్రసుకువ్రాసి తెలిసికొనవచ్చును. చీఫ్‌పారెస్టు ఆఫీసరు, జైపూర్ సంస్థానము, జైపూర్, కోరపుట్‌డిల్లా, ఒరిస్సా.

వేలం నోటీసు

తిరుపతి మునిసిపాలిటి

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1944-45 సం॥నకు మునిసిపల్ సుత్తలను బహిరంగమైన వేలంలో విడుచుటకుగాను తిరుపతి మునిసిపల్ ఆఫీసులో 17-3-1944 తేది మధ్యాహ్నం 1 గంట మొదలు వేలం జరుగును. వేలం పరత్తులు మునిసిపల్ ఆఫీసులో కనుగొనవచ్చును.

కమీషనరు.

టెండరులు

విశాఖపట్టణం (సౌత్) ఏరియాలో 1944-45 సం॥మునకు రోడు మెయింటెనెన్సు పనులకు టెండర్లు విశాఖపట్టణం మహారాణిపేట, డిస్ట్రిక్టుబోర్డు యింజనీరు, గారిచే 10-3-1944 మ॥ 2 గం॥లవరకు తీసికొనబడును. మిగతావివరములు విశాఖపట్టణం (సౌత్) మహారాణిపేట పోస్టు, డిస్ట్రిక్టు బోర్డు ఇంజనీర్ గారినుండి తెలిసికోవచ్చును.

రాజమండ్రి మునిసిపాలిటి

దిగువ వాటికి సీలు వేసిన టెండర్లు 21-3-44 మ॥ 4 గం॥లవరకు తీసికొనబడును. (1) అచ్చుపని (2) స్టేషనరీసామానులు సప్లయిచేయుట (3) ఆయుర్వేదౌషధములు సప్లయిచేయుట (4) 1944-45 సం॥నకు కెరోసిన్ సప్లయిచేయుట. టెండరు ఫారములు వగైరా ఒక్కొక్కదానికి 4 అణాలు ఖరీదనును.

2. 1944-45 సం॥నకు దిగువవాటి రుసుములు వసూలు హక్కు 14-3-44 మ॥ 2 గం॥లకు మునిసిపల్ ఆఫీసువద్ద వేలము వేయబడును. (1) మార్కెట్టు (2) కాస్టు అండ్ బస్ స్టాండ్లు (3) వధశాలలు వగైరా.

రాజమండ్రి, 29-2-1944. } టి. ఏ. నరసారెడ్డి, మునిసిపల్ కమీషనరు.

వేలము నోటిఫికేషను

కాకినాడ మునిసిపాలిటి యాజమాన్యములో నున్న "ములుకుట్ల మహాలక్ష్మమ్మ బేబీజెల్‌ఫేర్ సెంటరు, కాకినాడ" తాలూకా ఈ దిగువ ఎండోమెంటు భూములు తారణ సంవత్సరం లగాయితు సర్వాధిత్తు ఆభరు వరకు (1944-47) నాల్గు సంవత్సరములకు సాగుబడి నిమిత్తం 23-3-44 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కాకినాడ మునిసిపల్ ఆఫీసువద్ద కమీషనరు గారిచే బహిరంగముగా వేలం చేయబడును. కావలసిన యితర విషయములు మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవలెను.

గ్రామం పేరు.	సర్వే నెంబరు	పరిమితి.
కంచరాడ	15	ఎ 3-17 సెంట్లు
పెరవలి (కృష్ణా రామపురం	20/2	ఎ 1-06 సెంట్లు

(సం.) కె. రామకృష్ణయ్య చౌదరి, కమీషనరు.

నోటీసు

కాకినాడ అడిషనల్ సబుకోర్టులో O S 5/1943.

వాది:—నింగరాజు సత్యపతిగారు సా॥ పిఠాపురం.

ప్రతివాదులు:—1. కందాళ వెంకటమ్మగారు 2. యీ శేషాచార్యులుగారు సా॥ సికింద్రాబాద్.

వాదిగారు పెద్దాపురం డి॥ మునసబు కోర్టు file O. S. 194/1939 E. A. No. 616-1940 నెంబరు క్లయిం అర్జీరుసు రద్దుపర్చవలసినదిగా [illegible] 2 వ ప్రతివాదులకు [illegible] నోటీసు [illegible] ఆ పేపరులు ఉన్న వారు ది 10-2-1944 తేది వాయిదాకు కోర్టుకు [illegible] తెలియపరచగలరు.

కాకినాడ, 29-2-44. } కందాళ అప్పిడి [illegible], వాదివకీలు అడ్వొకేటు.

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గుణ శు॥ దశమి 1944 సం॥ మార్చి 4 శనివారం

శ॥ ద రా 9-2 ఆర్ద్రా రా 7-18 వర్జ్యం లేదు.

శు॥ ఏకాదశి మార్చి 5 ఆదివారం

ఆ॥ ఏ రా 10-12 పున రా 8-59 వర్జ్యం ఉ 8-8 ల 9-51 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఫాల్గుణ॥ శు॥ దశమి శనివారము

వ్యవసాయము-ప్రభుత్వం

ఆహారపదార్థముల ఉత్పత్తిని పాడిపశువుల సంపదను అభివృద్ధి పరచుటకుగాను గోవింద దేశముఖ్‌గారు భారతశాసనసభయందు దెచ్చిన ప్రతిపాదన అనవసరమైన దనిగాని, అకాలమైన దని గాని యెవరును చెప్పజాలరు. ప్రభుత్వమువారిందుకుగాను పదికోట్ల రూపాయల ఋణ మొసర్చి, ఆ మొత్తమును పాడిపంటల ప్రోత్సహించుటకు వినియోగింపవలెనని మాత్రమే ఆత డితీర్మానమున సూచించెను. ఈ దేశపు ఆవశ్యకతల గమనించిన యెడల దేశముఖ్ గారు కోరిన మొత్త మింకను చాలా తక్కువనియే చెప్పవలసి యున్నది.

ఈ దేశమున జనాభా అనవత్సరము హెచ్చుచున్నది. కాని, దానితోపాటు ఆహారపదార్థముల ఉత్పత్తిగాని, పాడిపశువుల సంఖ్య గాని ఏమాత్రమును హెచ్చుట లేదు. 1931—41 దశాబ్దమున ఈ దేశపు జనాభా నూటికి 15.2 వంతులు హెచ్చెను. ఈ వత్సరములలో వరిపంట ఏ మాత్రము హెచ్చలేదు. సరిగదా 3.5 వంతులు తగ్గినది. ఇతర ఆహారధాన్యముల స్థితి ఇంతకంటె భిన్నముగ నుండు నని తలంచుటకు కారణము గనుపింపదు. కాలమాన విపర్యయముల లెక్కలోనికి దీసుకొనినచో, ఈ ఆహారపదార్థముల లోటు సగటున సాలుకు 44 లక్షల టన్నుల వరకు నుండవచ్చు నని అధికారులే అంగీకరించి యుండిరి.

తిండి తరువాత ప్రజారోగ్యాభివృద్ధికి గావలసినది పాలు మొదలగు పదార్థములు. దేశమున తలకి అధమము 8 ఔన్సుల పాలైన లభించిననే గాని, ప్రజారోగ్యము సౌష్ఠవముగ నుండజాల దని, భారత ప్రభుత్వ ఆహారశాస్త్రజ్ఞులే తెలిపి యుండెను. వారి లెక్కల ప్రకార మిప్పటి జనాభాకు 365 లక్షల టన్నుల పాలు గావలసి యుండును. కాని ప్రస్తుత మీ దేశమున నుత్పత్తి యగు సరకు 228 లక్షల టన్నుల మించుటలేదు. దీనినిబట్టి, ప్రజలు కసిసారోగ్యముతో జీవితము గడపవలె ననిన యెడల, పాడిపంటల విషయమున నుండ నీ దేశ మెంత వెనుకబడి యున్నదో విశదము గాగలదు.

శాసనసభలో నొక సభ్యుడు సూచించినట్లు గత రెండుమూడు వత్సరములలో యుద్ధావశ్యకతలకు గాను వేలకొలది పశుసంపద అదృశ్యమై పోవుచున్నది. దీనిచే పాల ఉత్పత్తియే గాక పశువులు లభింపక వ్యవసాయకులు సుడ ఎటుల చిక్కులు పడవలసి వచ్చుచున్నదో వేరుగ చెప్పనక్కరలేదు. ప్రజాజీవితమున కత్యంతావశ్యకమగు నీ రెంటివిషయము నను ఏర్పడుచున్న విషమస్థితిని తొలగించుటకుగాను ప్రభుత్వమువారు ఎన్ని కోట్ల ధనమునైనను వెచ్చించుటకు ఏమాత్రము సంశయింపరాదు.

ప్రజాభ్యుదయ కార్యములకు సాధారణముగ నంత సుముఖులు గాని భారత శాసనసభయందలి ఆంగ్ల సభ్యులు గూడ, దేశముఖ్ గారి తీర్మానమును బలపరచి యుండుట గమనింపదగియున్నది. ఆర్థిక సభ్యుడు గూడ ఋణము గావించుటకు అంగీకరించెను. కాని, దానిని వ్యవసాయాభివృద్ధికిని పశుసంపదాభివృద్ధికిని ప్రత్యేకించి వినియోగించుటకు కొన్ని ఆక్షేపణల దెలిపియుండుట శోచనీయము. ఈ మొత్తమును తిరిగి ప్రజలకు ఋణములుగ గాని విరాళములుగ గాని అందచేసినయెడల అది "ఇన్‌ప్లేషను"కు తోడ్పడు నని అతని వాదము. ప్రజలనుండి తీసుకొనిన సొమ్మును మాత్రమే తిరిగి వారి కొసగవలె నని తీర్మానము కోరుచున్నది గాని ఇందుకుగాను కొత్తగ చలామణిని వ్యాప్తిలోని దేవలె నని గోరుట లేదు. అందుచే, వ్యాప్తియందున్న చలామణీ కొత్తగ నేమాత్రమును హెచ్చదు. కనుక ఆర్థిక సభ్యుని భయమున కే విధమగు ఆధారమును గనుపింపదు.

అంతియగాక, ప్రజల చేతులలో చలామణి హెచ్చునను కారణముచే యుద్ధవ్యయముల గాని, ఇతర ఖర్చుల గాని ప్రభుత్వమువారే ఏమాత్రమును మానుట లేదు. ప్రస్తుత మీ దేశమున ఆహార పశుసంపదల విషయములు అంతకంటె ఏమాత్రము తక్కువగాదు. ప్రజల ఆహారాది సమస్యలవెంటనే చక్కబరుపనిచో, యుద్ధ కార్యములును, ప్రభుత్వ వ్యవహారములును గూడ చాలవరకు కష్టమగును. అందుచే విధి యుద్ధవ్యయములకంటె గూడ చాల అవసరమైనది ఈ విషయమును గమనించి, ప్రభుత్వమువారు, శాసనసభవారి తీర్మానమున గోరినరీతిగా వ్యవసాయపరిశ్రమకు వెంటనే తోడ్పడెదరని నమ్మెదము. అమెరికా బ్రిటిషు దేశములే కార్యములకొరకిదివరకే సాలీనా కోట్లకొలది సొమ్మును వెచ్చించుచున్నవి. భారత ప్రభుత్వాధికారవర్గ మింత ఆలస్యముగ నైనను మేల్కొని తన కర్తవ్యమును నిర్వహించుటుచితము

బ్రిటిష్ సామ్రాజ్యం

అమెరికాగారి బావాలు

లండను, మార్చి 3:—

"బ్రిటిషు సామ్రాజ్యము, కామన్‌వెల్త్ కూడా, అందలి దేశములు ఒక్కొక్కటిగ తన స్వాతంత్ర్యమును రక్షించుకొనుటకూ, సాంఘిక వ్యవస్థను వృద్ధిచేసుకొనుటకు ఉపయోగపడే చట్రమేగాక, ప్రపంచశాంతి, సౌభాగ్యముల పెంపుదల కుపయోగపడుట కొక సాధనముకూడా అనేభావం ఈ ఉపన్యాసము లన్నింటియందునూ ప్రతిబింబమగుచున్నట్లు చదువరులు గ్రహింపగలరు." అంటూ ఇండియాకార్యదర్శి అమెరికా తన ఉపన్యాసముల సంపుటికి వ్రాసిన ఉపోద్ఘాతమునందు తెలియజేస్తున్నాడు. అంతేగాదు. ఈ చట్రం తన సమిష్టిశక్తి శాంతి ఆశయముల ప్రాపకంవల్ల కూడా అవనిని చేయగలదు. అంతకుమించి ఇటీవల కొత్తగా ప్రతిపాదింపబడిన పరస్పర సహకార సూత్రం-కామనువెల్త్‌లోని పరస్పర సంబంధములలో ఈ విషయం ఇమిడివుంది- నల్లసాధించగలదు." అని అమెరికాఅంటున్నారు.

(రాయిటర్)

ఫ్రెంచి ప్రజలకు లావలు హెచ్చరిక

లండను, మార్చి 2:—

మిత్రసేనాధిపతి జనరల్ ఐసన్‌హోవరు తుండుయాత్ర ప్రారంభించినపుడు మిత్రసేనలకు అనుకూలంగా ప్రవర్తించినట్లయితే జర్మనులు కఠినచర్యలు తీసికొంటారు, అని ఫ్రెంచిప్రధాని లావల్ ఒక ప్రకటన చేసెను.

రాయిటర్

శత్రుప్రచారప్రతిఘటనకు 8½ లక్షలు

ఇండియా ప్రభుత్వ బడ్జెటు ఖర్చుపద్దుల వివరములు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, మార్చి 2:—

ఇండియా గవర్నమెంటులోని ఖర్చుపద్దులను గురించిన చర్చ ఢిల్లీ అసెంబ్లీ సభలో యీనెల 13 తేదీని ప్రారంభమగును యుద్ధసంబంధ కార్యముల గురించిన 120 పద్దులు కలవు. గవర్నమెంటువారు కొంత ద్రవ్యమును యుద్ధావసర సందర్భంలో పెట్టుబడి పెట్టుటవల్ల ఏర్పడే కొన్ని ప్రతిస్థాపనలద్వారా సాలీనా 6 కోట్ల 64 లక్షలు ఆదాయం లభించగలదని అంచనా వేశారు. ఈ దిగువ ఖర్చుపద్దులకు కొన్ని మొత్తములను నిర్ణయించారు.

(1) విద్యుత్ప్రతిష్ఠాపనలకు 52 లక్షలు (2) విద్యుద్యుత్పత్తియంత్రాలకు 35 లక్షలు (3) రబ్బరుకొనుటకు 2 కోట్ల 88 లక్షలు (4) యంత్రపరికరములకు 1 కోటి 73లక్షలు (5) ఆహార సప్లయిశాఖవారి కొనుబళ్లకు రూ 75 కోట్లు (6) స్టాండర్డుసుడ్డ కొనుబడికి రూ 50 కోట్లు (7) సప్లయి డిపార్టుమెంటువారి రిజర్వుస్టోర్సువారి కొనుబళ్ళకు 5కోట్ల 38 లక్షలు (8) స్థానిక పరిపాలకులు కొనే ఆహారధాన్యాలకు రూ 40 లక్షలు (9) మెసాక్రయిను, అఫెబ్రిను కొనుటకు 15కోటి (10) నేలబొగ్గు అధికోత్పత్తి స్కీము కు రూ 57 లక్షలు

1943-44 సం॥లో యుద్ధ సంబంధమైన అనేక స్కీములలో గవర్నమెంటుకు రూ. 15 కోట్ల 69 లక్షలు నష్టం కలిగింది.

(1) యుద్ధ ప్రచారము నిమిత్తమై 16½ లక్షలు (2) జాతీయ యుద్ధరంగానికి 80 లక్షలు (3) కర్మకార నిపుణులను తర్ఫీదు చేయుటకు 141½ లక్షలు (4) సివిలు పయోనీరు దళముకొరకు 25½ లక్షలు (5) అధికాహారోత్పత్తి ఉద్యమంకొరకు 1 కోటి (6) బట్టల పరిశ్రమ కంట్రోలు బోర్డు డైరెక్టరు వర్గానికి రూ. 32 లక్షలు (7) యుద్ధప్రమాద భీమాలకై ట్రాన్సుఫరు చేయవలసిన మొత్తము రూ. 10½ కోట్లు (8) నల్లమందు పంటనిమిత్తము 60½ లక్షలు (మాల్వాలో నల్లమందు పైరు చేయుటకు) ప్రత్యేకింపబడెను. (9) మాల్వాలోనే దాని స్పెషలు సాగుచేయుటకు 48 లక్షలు నిర్ణయింపబడెను. (10) సంయుక్త పరగణాలలోని రైతులు నల్లమందును పైరు చేసే నిమిత్తం 48 లక్షలు నిర్ణయింపబడెను. (11) నీటిపారుదల పౌకర్యాభివృద్ధులు, అనే పద్దుక్రింద 3 లక్షలు ఢిల్లీలో వేసంగియందు నీటిసప్లయి వృద్ధిచేసే నిమిత్తం ప్రత్యేకింపబడెను. (12) గ్రామవాసుల సేవింగ్సు బ్యాంకు మొత్తమునకు చెల్లించవలసిన వడ్డీక్రింద రూ 3 లక్షలు ప్రత్యేకింపబడెను. (13) డిపాజిట్లు వగైరాల వడ్డీలక్రింద రూ 51½ లక్షలు ప్రత్యేకింపబడెను. (14) చిన్ని మొత్తాలను ప్రజలు సేవింగ్సుబ్యాంకులో దాచుకొనుటనుగూర్చి ప్రచారం చేయుటకై రూ 82 లక్షలు (15) లాహోరులోని అమరజితకింగు సమాధిని, బరదారీని మరమ్మతులుచేయుటకై బడ్జెటులో రూ. 30 వేలు ప్రత్యేకింపబడెను. (16) ప్రతిపంట ఆసాముల సహాయార్థమైన ఫండుకు 135 లక్షలు ప్రత్యేకింపబడెను. (17) పొగాకు పంట దారుల సహాయార్థమైన ఫండు లోనుండి పైరు పరిశోధనల స్కీముకు రూ. 1 లక్ష (19) జపాను ఆక్రమిత రాజ్యాలలోను ఖండాంతర ప్రాంతములలోను ఉండే భారతీయుల సహాయార్థమైన స్కీములకు రూ. 1 లక్ష 13 వేలు (20) ఆలిండియా రేడియో ప్రోగ్రాములను వృద్ధి చేయుటకై రూ 2 లక్షలు.

(21) శత్రురాజ్యాల రేడియో ప్రచారమును ప్రతిఘటించుటకై కొత్త రేడియో ప్రసారయంత్రములను ప్రతిష్ఠించుటకు యీ సంవత్సరానికి రూ 8 లక్షల 53 వేలున్నూ రాబోవు సంవత్సరమునకు 35 లక్షల 62 వేలున్నూ ప్రత్యేకింపబడెను. ఈచివరి రెండు మొత్తాలు ఇంగ్లాండులోని బ్రిటిషు ప్రభుత్వం భరించవలసినవై యుండును.

(22) కాంబినేషనులైన భారతీయుల సహాయార్థం రూ 225 లక్షలు.

(23) ఢిల్లీలో రేషనింగు అమలుజరుపుటకు రూ 5 లక్షలు, అజ్మీరులో అమలుజరుపుటకు రూ 90 వేలు, బెలూచిస్థానులో అమలుజరుపుటకు రూ 1 లక్ష 67 వేలు ఖర్చుకావలసి యున్నది.

(24) అమెరికా సంయుక్తరాష్ట్రములలోనున్న ఇండియా గవర్నమెంటువారి ఏజంట్లు సిబ్బంది ఖర్చు రూ 7 లక్షలు.

భారత ప్రభుత్వ బడ్జెటు విమర్శ

బడ్జెటుపై బిర్లా వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 2:—

ధరల ప్రమాణాన్ని తగ్గించటానికి సర్ రెయిస్మన్ గారు పడుతూన్న పాట్ల ఎడ నా సానుభూతిని దెలుపుతున్నాను' అని బడ్జెటుపై వ్యాఖ్య గావిస్తూ శ్రీ జి. డి. బిర్లా గారు చెప్పారు.

అయితే అందుకు ఆయన నిష్ఫలమైన నిష్ప్రయోజనకరమైన గొడ్డుమోతు పద్ధతులు పట్టుకు ప్రాకులాడు తున్నాడు. ఇంతకన్న నిర్మాణాత్మకమైన మార్గాలేమైన సూచిస్తే బాగుండేది. గిరాకీకితగినవస్తువులు లేకపోవటమే ఇప్పటి పెద్దలోటు. అదే ఆర్థిక చలామణిగా కనిపిస్తాంది: దాన్ని తగ్గించాలంటే కృత్రిమమార్గాల ద్రవ్యోల్బణాన్ని సవరించనైనా సవరించాలి. లేదా వస్తువుల వుత్పత్తిని పెంచనైనా పెంచాలి. మొదటిపద్ధతి అపసవ్యం. ఆమార్గాన్నే పట్టుకు వెళ్లాడటంవల్ల ప్రయోజన మేమీ వుండదు. ఆధిక చలామణి నీవిధమైన అక్రమ మార్గాల తగ్గించ ప్రయత్నిస్తే వుత్పత్తికి దెబ్బ తగలడమే.

క్రొత్తపన్నుల బాధ

రైల్వే ఛార్జీల హెచ్చింపు, వక్కలపై పన్ను నిర్బంధపాథంవిధానం వీటిలకు బాధాకరమే అనివరకే కుంటువడిన కొనుగోలు శక్తినిమరింతతగ్గించడానికేదోహదమౌతుంది. ఈ కార్యాలవల్ల వాళ్ల కడుపులు నిండవు; మరిన్ని బట్టలు వచ్చి పళ్లిపడవు. కావలసిన వస్తువులూ లభించవు. ఏతావతా ఇక జరిగిన మేలేమంటే నిర్బంధపాథం విధానంతో సహా అధికలాభాలపన్ను హెచ్చించినందువల్ల నూతోత్పత్తికి వున్న వుత్సాహం గూడా చల్లారిపోతుంది. భారత ప్రభుత్వంవా రీసంగతి నెప్పుడో గుర్తించివుండాల్సింది. ఇప్పటికైనా వారికి జ్ఞానోదయమైతే మించిపోయిందిలేదు.

శోచనీయం

బెంగాల్ క్షామంవల్ల నేర్చుకోవలసిన గుణపాఠం ఏమున్నా వున్నదా అంటే-వస్తూత్పత్తిని ఏవిధనగాని పెంచడమే. ఇంత జనష్టం జరిగినా ఆర్థికసభ్యుడి విషయాన్ని ఈమణ్ణాత్రం గ్రహించకపోయాడంటే ఇంతకన్న శోచనీయమైన విషయం మరొకటివుండదు. సమయానికి తగినట్టు ప్రభుత్వంవా రెప్పుడూ తట్టుకోలేరనేవారు అక్షరశః ఇప్పట్టున ఋజువైంది.

ఈస్టిండియా కంపెనీ వ్యవహారం

లా వుంది

సర్ పురుషోత్తంజాస్ ఠాకూర్దాస్ గారు ఈ క్రింది ప్రకటనచేస్తున్నారు. ఇప్పటి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, తీరుచూస్తే ముమ్మార్లు లా ఈస్టిండియా కంపెనీ ఏజెంట్ల వ్యవహారంలాగవుంది. వారివద్దనుంచి పీరు అధికారాన్ని తీసుకుని నేటికి 80 ఏండ్లైనా ఇప్పటికీ ఆర్థిక సంబంధమైన ఆదాయవ్యయపట్టికను సమర్పించడం లేప్పితే, వారిక్రామిక జడ్జెటుకు గాని- మన జాతీయాదాయం ఇంత అని గాని మనకు తెలుసుకొనేందు కీ నాటికైనా మనంశోచించలేదు. బడ్జెటును సమంగా వుంచటానికి తాము చేసిన యత్నాలకు తమనుతాము పొగడుకోవటం తప్పితే ఈ విధంగా చేసిన దేమీ కనిపించదు. ప్రభుత్వచర్యలవల్ల ప్రజలకు మరింత దారిద్ర్యం సిద్ధించేగా తప్పితే ఇంకొకటేమీ కనిపించదు.

ఎకనమిస్టు పత్రిక ఆక్టోబరు సంచికలో "ఆకలి జీవులు" అనే శీర్షికను భావోద్దీపకమైన యీ క్రింది వ్యాఖ్య ప్రచురితమైంది:- "సహకార పద్ధతులద్వారాను ప్రభుత్వ పెట్టుబడితోను రస్యాలో వ్యవసాయం మాతన పద్ధతులపై అభివృద్ధిగాంచినట్లు భారతదేశం అంతటా గూడా ఆర్థిక విస్తరం రావాలి. అదేఇప్పటి సమస్యకు నిజమైన పరిష్కారమార్గం అని మానమ్మకం. అధికారాంతంలో నైనా బ్రిటిషు ప్రభుత్వం పైపైన మెరుగులు మానటం మానెయ్యాలి. కనీసం వారు పునర్నిర్మాణ కార్యక్రమానికి పునాదులైన వెయ్యొచ్చు. ఇప్పటికీ ముందుకూగూడా ప్రయోజనకరమైన పద్ధతులు అవలంబిస్తున్నామనే బుజువును చూపించాలి. యుద్ధకాలంలో ఎంత పొదుపాన్ని పాటించినా, అమెరికాలోనూ, ఈ దేశంలోనూ గూడా, యుద్ధసామగ్రి అంటే ఎంత ప్రాధాన్యం, శ్రద్ధ గనుపరుస్తామో, పౌరుల ముఖ్యావసరాలంటె గూడా అంతలక్ష్యాన్ని చూపిస్తాము." బ్రిటను క్రేయూన్సైనైనా మాహితవు ఆర్థికసభ్యునికీ, వైస్రాయి కార్యవర్గంవారికీ ఇప్పటికైనా రుచిస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతి నిరసన

బెజవాడ, మార్చి 2:—

మద్రాసు ఎసెంబ్లీ డిప్యూటీ ప్రెసిడెంటను శ్రీమతి ఆచంట రుక్మిణీ లక్ష్మీపతిగారు బడ్జెటు సూచనలపై ఈక్రింది అభిప్రాయ మొసంగిరి.

జర్మనీయిస్ మెనుగారి బడ్జెటు భారతదేశంపదను హరించునట్టిదిగానున్నది. ఈ బడ్జెటు బాధ్యతదేని విదేశీయ ప్రభుత్వమునే తయారుచేయబడినది. ఇది వరకే ప్రభుత్వకల్పితమగు [illegible] మనకును, ఆకలిబాధకును, రోగములకును గురియైన ప్రజలపై నాగరిక ప్రభుత్వ మేదియు నిర్దయాత్మకముగ పన్నులువిధింప దలపెట్టెను. తాంబూలము వేసుకొనువారుగూడ ఈ పన్నులనుండి మినహాయింపబడలేదు. బ్రిటిషుప్రభుత్వమువారి ఆర్థిక విధాన మెంత బాధ్యతా విరహితమైనదో యిందువల్ల మనము తెలిసికొనవచ్చును- (స్వ. వి.)

బ్రిటన్‌లో విమర్శ

లండను, మార్చి 2:—

ఇండియామైగల అత్యధిక ఆర్థిక భారాన్ని గురించి ఆందోళనకలిగి, దానిని తగ్గించుటకు ప్రయత్నపడవలెననే ధోరణిలో ఇదివరలో పేజిల్ ప్రభువు ప్రసంగించి వుండగా, సర్ జెరిమైయ్యా సిమన్ ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలు దేశం పన్నుల మూలాన వహించవలసిన భారాన్ని మరింత అధికం జేయడమేమిటా? అని ఇక్కడి ఇండియా విషయజ్ఞులను వర్గములలో మీమాంస జరుగుతున్నది.

ఇండియా బడ్జెటుపై "మాంచెస్టర్ గార్డియన్"పత్రిక ఒకటే ఇంతవరకు విమర్శ చేసింది. 100 కోట్ల ఇండియా స్టెర్లింగు నిల్వలను వాస్తవికదృష్టితో స్టెర్లింగ్ ఏరియాలో ఖర్చుచేయవలసిందని ఆపత్రిక హితబోధ చేసింది. బ్రిటన్ కొంత నిర్లక్ష్యభావంతో వుండి ఇంత నిల్వను ఇండియాపేర జమలో చేర్చేటప్పటికి, ఆర్థికసభ్యుడు సూచించినట్లు, ఆ దేశంలోని సైనికదళముల ఖర్చును బ్రిటనే సంపూర్ణంగా భరించవలసివదని పత్రిక వ్యాఖ్యానించింది. మొత్తాన బ్రిటన్‌తో ఇండియా పడిన లైన్‌మన్ చేసుకున్న మిలిటరీ ఖర్చుల అగ్రిమెంటు చేసిన మేలును భారతీయులు తరతరాలకు జ్ఞాపకంలో వుంచుకుంటారని తెలిసింది.

అడ్డిరాల్టి దీవులలో అమెరికను సైన్యాలు

స్థావరములు బలపరుచుకుంటున్నవి

సిడ్ని, మార్చి 2:—

అడ్మిరాల్టి దీవులకు చెందిన లెరాన్ నెగ్రాస్ దీవియందు కొత్తగాదిగిన జనరలు మెకార్థరు సేనలకు ఊతగా అందజేసిన పెద్ద ఫిరంగులు యితరశతఘ్నులసహాయంతో అక్కడకేపించిన శత్రుసేనలను మిత్రసేనలు హతమారుస్తూ తమ స్థావరములను బలపరుచుకొంటున్నవి.

మిత్రసేనకు స్వల్పనష్టం మాత్రమే కలిగెను - కోస్తాకు ఒకమైలుదూరమునుండియే, మన నౌకాదళములు జపానువారి స్థావరాలపై తీవ్రంగా ఫిరంగులు ప్రేల్చినవి. శత్రు విమాన ప్రతిఘటన అల్పముగా నుండెను.

రూటర్

8 పకీసాను సభ

పి.సి. జోషీగారి ప్రకటన

బొంబాయి, మార్చి 2:—

పై సభనుగురించి అసెంబ్లీలో చర్చజరిగినపుడు జాపేరు వచ్చింది. ఇదితప్పుడేళంలో దీనికి పోటీగా మరొక కిసానుసభలేదు. ఇది కమ్యూనిస్టు అధ్వర్యంక్రింద నడుపబడుతున్న దనటం తప్పు. లేడియానియన్సులో పనిచేసినట్లే ఈ కిసానుసభలో పనిచేస్తున్నారు. బీహారు కిసానుసభకు స్వామి సహజానందగారు అధ్యక్షతవహిస్తారు. ఈ సమావేశంలో రాజకీయ ప్రతిష్టంభన ఎలా తొలగుతుంది అన్నది, పండించిన పంట ప్రజలకు ఎలా చెందుతుంది, అన్నది కార్యక్రమంలో ఉన్నాయి. అని భారతకళీయ్యా నిస్టు పార్టీ, సెక్రటరీ పి. జి. జోషీగారు ప్రకటించారు.

పంజాబు శాసనసభ

కాంగ్రెసుసభ్యులు వెళ్లడంలేదు

లాహోరు, మార్చి 2:—

రేపు జరుగబోయే పంజాబు శాసనసభకు కాంగ్రెసుపార్టీలో ఆరుసరు తప్ప మిగిలిన వారు వెళ్లడంలేదు. వారయినా తమ స్థానములు మునిగిపోకుండా ఉండటానికే పోవుచున్నారు. ఈ సమావేశంలో బడ్జెటు చర్చ జరుగును. కాంగ్రెసుపార్టీ 16 సభ్యులలోను 10 మంది తమ గ్రామాలలో నిర్బంధమునందుండుటవల్ల అనుకున్న పార్టీమీటింగు జరుపలేదు. ఆ పదిమంది విషయంలో ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవి.

(అ. ప్రె.)

ఉద్యోగుల మార్పు

చెన్నపురి, మార్చి 2:—

డి. ఎల్. చితీగారు, బల్లారి పోలీసు కన్సర్వేటరు మార్చి 9 తేది నుండి పోలీసు కొనుటకు ముందు సెలవుపంగబడెని.

జపాన్ విమానవాహక నౌకముంపు

మలాకా జలసంధిలో శత్రుబలనష్టం

లండను, మార్చి 2:—

మలకా జలసంధిలో ఒకజపాను విమాన వాహకనౌకను బ్రిటిష్ సబ్ మెరైన్లు ముంచివని నౌకాశాఖా కార్యాలయం నేడు ప్రకటించింది. నౌకప్రమాణం 7,000 టన్నులు. సబ్ మెరైన్ చర్యలవల్ల మరి రెండుజపాను నౌకలుకూడా మునిగిపోయినవి.

డచ్ సబ్ మెరైన్లు దాదాపు 50,000 టన్నుల శత్రు నౌకాబలాన్ని 20 మాసములలో ముంచివేసినవని, అండమాన్స్ ప్రాంతంలో, మలాకా జలసంధిలో దాదాపు 25,000 టన్నుల ప్రమాణం గల శత్రునౌకాబలాన్ని శిథిలం జేసినవని నేడు వాషింగ్‌టన్‌లో డచ్ పసిఫికదగాధిపతి వాండర్ కున్ ప్రకటించెను.

బుద్ధదేవుని ఫిలిమ్

కొలంబో, మార్చి 2:—

భారతదేశంలో బుద్ధదేవుని జీవిత చరిత్రను ఒక కంపెనీవారు ఫిలిం తీయబోతున్నారనీ, వారు తీసేపద్ధతి బౌద్ధమతస్థులనీ చింత కలిగించేదిగ ఉందునని తెలియటంవల్ల ఆఫిల్ము తీయకుండా ఉండుటకుభారతప్రభుత్వంలో విన్నవించవలెనను ఒక సభ్యుని తీర్మానమును సింహళస్టేటుకౌన్సిలు ఆమోదించెను.

ఎసెంబ్లీ

1-వ పేజీ తరువాయి

సంబంధించిన సెక్యూరిటీబైదీల విషయంలో ప్రత్యేక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయడం. లేదనిన్నీ, బైదీల వద్దనుంచి ప్రభుత్వంవా రిప్పటికి విజ్ఞప్తులు మాత్రమే అందుకుంటున్నారనీ, పునర్విచారణ చేసే విధానమేదో నిర్ణయించవలసిన సమయం ఇంకా రాలేదనీ చెప్పారు.

పొగాకుపంటకింద సాగుభూమి

పొగాకు ఎక్సయిజు పన్నుచట్టం అమలుజరపటంవల్ల పొగాకుపంట కింద సాగుభూమి తగ్గిపోయిందా అని శ్రీ జమ్నాదాసు మెహతాగారడిగిన ప్రశ్నకు ఆర్థికసభ్యుడీ విధంగా సమాధాన మిచ్చాడు:

సిగరెట్టులకు వుపయోగించే పొగాకు అధికంగా కావలసి వుండటంచేత వర్జినియా పొగాకు పంటకింద సాగుభూమి ఇదివరకంటె హెచ్చింది. ఈ సంవత్సరంలో కొన్ని ప్రాంతాల్లో తుఫాను రావటంవల్లనూ, సామాన్యంగా ఆహార ధాన్యోత్పత్తి ప్రచారంవల్లనూ, ఇతర సరుకులకు యెక్కువ ధరలు వస్తుండటంచేతనూ నాటుపొగాకుకింద మాత్రం సాగు యీ సంవత్సరం తగ్గింది.

